గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి

**<u>సివిల్ మిస్లేనియస్ అప్పీలు నెం.52/2015</u>**

**<u>తేది.10-02-2015</u>**

**<u>తీర్పు:</u>**

మధ్యంతర దరఖాస్తు దశలోనే ఇరుపైపుల న్యాయవాదుల యొక్క సమ్మతితో సివిల్ మిస్ లేనియస్ అప్పీల్ ను విచారణ మరియు పరిష్కారము కొరకు స్వీకరించిరి.

ఐ.ఎ సంఖ్య.68/2015లోని ఓ.యస్.సంఖ్య.15/2005లో, 25 వ అడిషినల్ చీఫ్ జడ్జి, సిటీ సివిల్ కోర్టు వారు తేది .20-01-2015నాటి మధ్యంతర ఉత్తర్వులు తేది.28-01-2015 వరకు పొడిగించుటతో ఈ సివిల్ మిస్లేనియస్ అప్పీల్ దాఖలు చేయబడెను.

విచారణలో, దిగువ కోర్టువారు ఐ .ఎ.లోనే వాదనలు విని కేసులో తీర్పును వెలువరించుటకు కేసును తేది.12-02-2015 నాటికి వేసిరని తెలిసినది.

శ్రీ. ఎస్.రవి, సీనియర్ న్యాయవాది, పిటిషనర్ యొక్క న్యాయవాది శ్రీశ్రీనివాస అయ్యంగారుకు ప్రతిగా వాదిస్తూ, ఈ కోర్టు వారు చట్టబద్ధత గూర్చి, లేనిచో, దిగువ కోర్టువారు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వును పరిశీలించి , క్రింది కోర్టు ఐ .ఎ.ను మాత్రమే విచారించి, ఉత్తర్వును త్వరలో వెలువరించదలిచిన విషయమునుబట్టి కేసును తీర్మానించుటకు పట్టుబట్టి ననూ, అప్పీలును దాని యోగ్యతపై తీర్మానించ

అవసరము లేదని ,  నా అభిప్రాయముకాని దిగువ కోర్టు వారు  12-02-2015న ఐ.ఎ.ను కోర్టుకు వేయాలని చెప్పిన విధముగా  ,ఐ.ఎ.ను 12-02-2015 నాడు సముచిత ఉత్తర్వును జారీ చేసి  ,పరిష్కరించాలని,  ఆదేశించబడెను.  ఒక వేళ ఏ కారణము వలనైనా,  దిగువ కోర్టు వారు ఆ రోజు ఉత్తర్వు వెలువరించకపోతే ,  వారు తేది.13-02-2015 నాడు తప్పని సరిగా ఉత్తర్వును వెలువరించవలెను.

పైన చెప్పబడిన ఆదేశములో సివిల్ మిస్లేనియస్ అప్పీలు పరిష్కరించబడినది.

సివిల్ మిస్ లేనియస్ అప్పీలు పరిష్కరించబడి నందున  ,  మధ్యంతర ఉపశమనము కొరకు అప్పీలుదారుడు దాఖలు చేసిన సి  .ఎం.ఎ.ఎం.పి. సంఖ్య.82/2015 చెల్లదు. కావున అది పరిష్కరించబడెను.

**సి. వి. నాగార్జున రెడ్డి, న్యాయమూర్తి**

**తేదీ : 10 ఫిబ్రవరి,** 2015